***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 26 జూన్, 2020.**

## పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలి

## జూన్ 30న సచివాలయాల ముందు నిరసనకు పిలుపు

**- వామపక్ష పార్టీలు**

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని రాష్ట్రంలో జూన్ 30న ఉదయం 9-10 గం॥ల మధ్యలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలకు 10 వామపక్ష పార్టీల పిలుపునిస్తున్నాయి.

ప్రపంచ వ్యాపితంగా క్రూడాయిల్ తగ్గుతున్న కాలంలోనే 20రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలు కేంద్ర ప్రభుత్వం నిరవధికంగా పెంచుతున్నది. కోవిడ్ -19 వలన సర్వం లాక్ డౌన్ కావడం వలన పనులు లేక,వ్యాపారాలు లేక, పంటలకు ధరలు లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బదులతో ఉన్న ప్రజలను ఆదుకోవసిన మోడీ ప్రభుత్వం ఆయిల్ ధరలు పెంచి భారాలు మోపడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తూ న్నాయి. లీటర్ పెట్రోల్‌పై పెంచిన రూ. 10లు, లీటర్ డీజిల్‌పై పెంచిన రూ. 13లు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. గత సంవత్సరం మూడున్నర లక్షల కోట్లు డీజిల్, పెట్రోలుపై పన్నులు పెంచి ప్రజలమీద భారాలు మోపిన ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షా 45 వేల కోట్ల రూపాయలు పన్నులు తగ్గించి రాయితీలిచ్చింది.

మోడీ ప్రభుత్వం గడిచిన 6 సంవత్సరాల కాలంలో లీటర్ పెట్రోల్‌పై పన్ను రూ. 9లు నుండి రూ. 33లకు, లీటర్ డీజిల్‌పై పన్ను రూ. 3. 50ల నుండి రూ. 32లకు పెంచేసింది. పెట్రోల్, డీజిల్ పెరగడంతో వ్యవసాయం, నిత్యావసర సరుకులు, ప్రయాణ చార్జీలు అన్నింటి ధరలూ పెరిగి ప్రజల బాధలు రెట్టింపు అవుతున్నాయి. మోడీ ప్రభుత్వం పెంచిన పన్నులు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ జూన్ 30న గ్రామ/ వార్డు సచివాలయాల ముందు నిరసన తెలపాలని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యాట్ తగ్గించడం ద్వారా ప్రజలకు కొంత ఉపశమనం కలిగించవచ్చు.

ప్రజలు విస్తృతంగా పాల్గొని బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసించాలని కోరుతున్నాం.

| | | |
|---|---|---|
| (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (పెనుమల్లి మధు)<br>సిపిఐ(యం) | సం/-<br>(వై.సాంబశివరావు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| (జాస్తి కిషోర్‌బాబు)<br>సిపిఐ(యంఎల్) | (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | సం/-<br>(బి.బంగార్‌రావ్)<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/-<br>(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | (బి.ఎస్. అమర్‌నాథ్)<br>యస్‌యుసిఐ(సి) | (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |